తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

హైదరాబాద్ - రంగారెడ్డి

మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్

మంగళవారం

14 అక్టోబర్ 2025



Follow :

# పనిచేసే అధికారులను ప్రోత్సహించాలి

- ఎలాంటి అవకతవకలు లేకుండా పారదర్శకంగా వేరుశనగ విత్తనాలను పంపిణీ
- ఆధారాలు లేకుండా నిందలు వేయడం సరికాదు
- మండల వ్యవసాయ అధికారి రేణుక చక్రవర్తిని





**తలకొండపల్లి అక్టోబర్ 13(జనంసాక్షి):** దేశీయంగా నూనె గింజల ఉత్పత్తి పెంపు,దిగుమతులపై ఆధారాన్ని తగ్గించడం,రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం,వ్యవసాయ శాఖ అనుసంధానంతో జాతీయ మిషన్ ఆన్ ఎడిబుల్ పథకం"ద్వారా ప్రస్తుత సీజన్ లో పేర్లు నమోదు చేసుకున్న రైతులకు 100 శాతం సబ్సిడీతో వేరుశనగ విత్తనాలను పంపిణీ చేసినట్లు మండల వ్యవసాయ అధికారి రేణుక చక్రవర్తిని తెలిపారు.మండలంలో వేరుశనగ విత్తనాలు వేసే రైతుల నుండి మే,జూన్ మాసంలోనే మట్టి నమూనాలతో పాటు దరఖాస్తులను స్వీకరించినట్లు తెలిపారు.పేర్లు నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే మొదటి దశలో 100 శాతం సబ్సిడీతో వేరుశెనగ విత్తనాలను అందించినట్లు పేర్కొన్నారు. వేరుశనగ విత్తనాల పంపిణీలో ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించామని,కానీ కొంతమంది మాపై లేనిపోని అబండాలు వేసి నిందలు వేయడం సరికాదని అన్నారు.ఎఫ్‌పిఓ ప్రతినిధి హరిమోహన్ రెడ్డి సమన్వయంతో మొత్తం1600 క్వింటాళ్ల వేరుశనగ విత్తనాలను 900మంది అర్హత కలిగిన రైతులకు పారదర్శకంగా పంపిణీ చేసినట్లు తెలిపారు.మండల వ్యవసాయ శాఖ తరపున ఎలాంటి అవకతవకలు జరిగిన తమ దృష్టికి తీసుకువస్తే బాధ్యులపై తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.మండలంలో సుమారు 30 వేల ఎకరాలపై చిలుకు రైతులు పొలాలను సాగు చేస్తున్నారని,కానీ ప్రభుత్వం ఈ సంవత్సరం పైలెట్ ప్రాజెక్టుగా 2000 మంది రైతులనే గుర్తించిందన్నారు.ఒక్కో రైతుకు(ఒక బ్యాగు 20 కిలోలు)5 లేదా 10,బస్తాల వరకు సరఫరా చేసినప్పుడు ఆ గ్రామం నుండి 10మంది రైతులు ఒకేసారి బొలెరో వాహనం లేదా ట్రాక్టర్,ఆటోలు తీసుకువచ్చి అందరూ కలిసి ఒకే వాహనంలో విత్తనాలను తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు.ఇది చూసి కొంతమంది రైతులు,ఒక రైతుకు ఇన్ని బ్యాగులు ఇస్తున్నారని అపోహ పడుతున్నారని,అది నిజం కాదని గుర్తు చేశారు.పొట్టుతో ఉన్న వేరుశెనగ విత్తనాలను ఆమనగల్ కల్వకుర్తి పట్టణాలలో ఉన్న మిల్లులో పట్టించిన పిదప పల్లీలు గా తీసుకువచ్చి పొలంలో విత్తు కోవడానికి అవకాశం ఉంటుందని తెలిపారు.ప్రభుత్వం సబ్సిడీ ద్వారా అందిస్తున్న వేరుశెనగ విత్తనాలను పొలంలో విత్తకుండా ఇతర వ్యాపారులకు,రైతులకు అమ్మిన యెడల సదురు రైతులను గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రభుత్వం అందిస్తున్న పలు సంక్షేమ పథకాలను చిత్తశుద్ధితో అవినీతికి తావు లేకుండా బాధ్యతాయుతంగా పనిచేస్తున్నామని,అయినా కొంతమంది వేరుశెనగ పంపిణీలో అధికారులు తప్పు చేసినట్లు వైరల్ చేయడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతు సంక్షేమం కొరకు బాధ్యతాయుతంగా పనిచేస్తామని తెలిపారు.

## చేవెళ్లలో డీసీసీ అధ్యక్ష పదవి
# ఎన్నిక అభిప్రాయ సేకరణ


**సమావేశంలో పాల్గొన్న ఎంపీ రాబర్ట్ బ్రూస్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్**




**చేవెళ్ల, అక్టోబర్ 13 (జనంసాక్షి)** : రంగా రెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షుల ఎన్నిక సందర్భంగా అభిప్రాయ సేకరణలో భాగంగా చేవెళ్ల పట్టణ కేంద్రంలో నిర్వహించిన కాంగ్రె స్ పార్టీ నాయకుల అభిప్రాయ సేకరణ కార్యక్రమానికి హాజరైన ఏఐసిసి సభ్యుడు తమిళనాడుకు చెందిన తిరువల్లేని పార్లమెంట్ సభ్యుడు రాబర్ట్ బ్రూస్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, పీసీసీ ఉపాధ్యక్షులు వినయ్ రెడ్డి, విజయా రెడ్డి, రాష్ట్ర కార్పొరేషన్ ఛైర్మన్ ఒబెదుల్లాకొత్వాల్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రాష్ట్ర కార్పొరేషన్ ఛైర్మన్ చల్లా నరసింహా రెడ్డి, చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్, అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మాట్లాడుతూ...రాబర్ట్ బ్రూస్ ఆధ్వర్యంలో మంచి సుజన్ అధ్యక్షుని ఆయన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. రంగారెడ్డి జిల్లా ఈ దేశంలోనే అత్యంత ధనికమైన జిల్లాగా ఆయన అభివర్ణించారు. ఎవరైతే కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘంగా పనిచేస్తూ లాయాల్టీలో ఉంటారో వారికి అధ్యక్ష పదవి ఇచ్చే ముఖ్య ఉద్దేశ్యమే ఈ సుజాన్ అనే కార్యక్రమం తీసుకురావడం జరిగిందన్నారు. మన దేశంలో రాహుల్ గాంధీ ఎలా అయితే శ్రమిస్తున్నారో మన రాష్ట్రంలో కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అదే స్థాయిలో దేశంలో చర్చించే విధంగా 42 శాతం బీసీ రిజర్వేషన్ తీసుకురావడం జరుగుతుందని అన్నారు. డిసిసి అధ్యక్షుల ఎంపిక ప్రక్రియను ప్రతి నియోజకవర్గంలో బ్లాక్ ల వారీగా రెండు సమావేశాలు నిర్వహించనున్నట్టు వారు తెలిపారు. అందులో భాగంగా చేవెళ్ళ ఏ బ్లాక్ సమావేశం నిర్వహించామన్నారు. ఈ సమావేశంలో స్థానిక మండల అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ కాంగ్రెస్ పార్టీ విభాగాల నాయకులు మరియు రాజకీయాలకతీతంగా ఉన్నటువంటి స్వచ్ఛంద సంస్థల నాయకులను వివరాలను అడిగి చాలా పారదర్శకంగా ఎన్నిక ప్రక్రియ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పోల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్స్ సత్యనారాయణ రెడ్డి, చేవెళ్ల, ముడీమ్యాల సొసైటీ చైర్మన్ లు దేవర వెంకట్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు బండారి ఆగి రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మల్గారి జనార్ధన్ రెడ్డి, సున్నపు వసంతం, శాబాద్ దర్శన్, మార్కెట్ కమిటి చైర్మన్ గడ్డమీది పెంటయ్య గౌడ్, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, పదాల ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జూకన్నగారి శ్రీకాంత్ రెడ్డి, మద్దెల శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దీపావళి టపాకాయల దుకాణాదారులు
# అనుమతి తప్పనిసరి తీసుకోవాలి

- మొయినాబాద్ సీఐ పవనకుమార్ రెడ్డి
- అనుమతులు లేకుండా టపాకాయల దుకాణాలు ఏర్పాటు చేస్తే ప్రభుత్వ నిబంధనల ప్రకారం కఠిన చర్యలు



**మొయినాబాద్ జనం సాక్షి :** దీపావళి పండుగ మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆయా ప్రాంతాలలో మున్సిపల్ పరిధిలో టపాకాయాల దుకాణాలు ఏర్పాటు చేసుకునే వారు తప్పనిసరిగా పోలీసుల ఆన్లైన్ అనుమతులు తీసుకోవాలని మొయినాబాద్ సీఐ పవన్కుమార్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ తాత్కలిక టపాకాయల అమ్మకాల కోసం అనుమతులు కోరే వారు తప్పనిసరిగా ఈ నెల 16వ తేదీలోపు ఆన్లైన్ ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ముందస్తు అనుమతులు లేకుండా పటాకులు, షాపులు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. దీపావళి పండుగ సందర్భంగా సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ముఖ్యంగా మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో టపాకాయల అమ్మకాల కోసం తాత్కలిక లైసెన్స్ ప్రక్రియ కొనసాగుతుంద న్నారు. తగిన అనుమతులు లేకుండా షాపులు ఏర్పాటు చేస్తే చట్టరిత్య నేరం కింద పరిగణించబడుతుందని సూచించారు.

## ఆర్టీఐ రక్షక్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రాపోలు లింగస్వామి నియామకం

**సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పిస్తాము**

**హయత్ నగర్, అక్టోబర్ 13 (జనం సాక్షి)**

సమాచార హక్కు చట్టం పై అవగాహన పెంచేందుకు పని చేస్తున్న 'ఆర్టీఐ రక్షక్' సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రాపోలు లింగస్వామిని నియమించినట్లు ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు ఆర్టీఐ సతీష్ తెలిపారు. ఈ సందర్భం గా సతీష్ మాట్లాడుతూ లింగస్వామి చట్టంపై మంచి అవగాహన కలిగిన వ్యక్తి. రాష్ట్ర వ్యాప్తంగా కమిటీల ఏర్పాటు, సభ్యుల సమన్వయ బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తారని విశ్వాసం ఉందని వారు తెలిపారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రాపోలు లింగస్వామి మాట్లాడుతూ 2005లో అమలులోకి వచ్చిన ఆర్టీఐ చట్టం, పారదర్శక పాలనకు పునాది. చాల చోట్ల అధికారులు ఈ చట్టాన్ని పక్కాగా అమలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నారు. సమాచారాన్ని ఇవ్వడంలో ఆలస్యం, తప్పుడు కారణాలతో తిరస్కరణలు వస్తున్నాయి. అధికార వ్యవస్థపై భయపడకుండా సమాచారం అడిగే స్థితికి రావాలని వారు కోరారు. నా నియామకానికి సహకరించిన ఆర్టీఐ రక్షక్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఆర్టీఐ సతీష్, ఆర్టీఐ రక్షక్ సంస్థ సభ్యులకు కృతజ్ఞతలు తెలియచేశారు.

## తెలంగాణ రాష్ట్ర స్థాయి యోగ పోటీలలో భాష్యం బ్లూమ్స్ విద్యార్థుల ప్రతిభ



**రాజేంద్రనగర్,అక్టోబర్13(జనం సాక్షి) :** ఆదియోగి పరమేశ్వర యోగ అకాడమీ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన 4వ రాష్ట్ర స్థాయి యోగాసన పోటీలు తెలంగాణ వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. ఈ పోటీల్లో పాల్గొన్న భాష్యం బ్లూమ్స్ విద్యార్థులు తమ అసాధారణ ప్రతిభను ప్రదర్శించి, పతకాల వర్షం కురిపించారు.భాష్యం బ్లూమ్స్ విద్యార్థులు వ్యక్తిగత విభాగాల్లో మాత్రమే కాకుండా, ఓవరాల్ చాంపియన్‌షిప్ ట్రోఫీని కూడా గెలుచుకోవడం విశేషం. ఇది పాఠశాల స్థాయిలో శిక్షణా ప్రమాణాలను, గురువుల అంకితభావాన్ని ప్రతిబింబిస్తోంది. పాఠశాల ప్రిన్సిపాల్ అర్చన సురేష్ నాయుడు విద్యార్థులను అభినందిస్తూ, "మన విద్యార్థుల క్రమశిక్షణ, శ్రమ, గురువుల మార్గదర్శకత్వం, తల్లిదండ్రుల ప్రోత్సాహం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయి," అని పేర్కొన్నారు. ఆమె విద్యార్థులు భవిష్యత్తులో కూడా ఇలాగే ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు.ఈ పోటీల్లో విజయం సాధించిన విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల కృషి పట్ల గర్వం వ్యక్తం చేశారు. ముఖ్యంగా జల్లి సమన్వి, సాయిరాం ముదిరాజ్ నార్సింగ్ ఎక్స్ ఎంపీటీసీ నార్సింగి మొదటి కుమార్తె గా, సెకండ్ క్లాస్‌లో చదువుతూ బంగారు పతకం గెలుచుకోవడం విశేషం. చిన్న వయసులోనే ఆమె చూపించిన సమతుల్యం, పట్టుదల యోగ సాధన పట్ల ఉన్న ఆత్మనిబద్ధతకు నిదర్శనం అని గురువులు పేర్కొన్నారు.

## చిన్నారి నృత్యం.... వీక్షకుల మంత్రముగ్ధం



**షాద్ నగర్ (జనంసాక్షి):** అద్భుతమైన ఆహాభావాలతో అభినయంతో అలరించిన చిన్నారి నృత్యం వీక్షకులను మంత్రముగ్ధుల్ని చేసింది దేవీ నవ రాత్రుల సందర్భంగా మహతి ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో సంగీత నృత్య నిరాజనం హైదరాబాద్ నాంపల్లి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో కూచిపూడి నృత్య ప్రదర్శనలు నిర్వహించారు రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణానికి చెందిన 8వతరగతి విద్యార్థిని హితిక బ్రహ్మాంజలి అనే గానంపై ప్రదర్శించిన కూచిపూడి నృత్యం ప్రదర్శించిన అహ భావాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది చిన్నారి హితిక ఇప్పటికే ఎన్నో ప్రదర్శనలు ఇచ్చి పలువురి మన్ననలు పొందింది, ప్రభోదయ డాన్స్ మ్యూజిక్ అకాడమి చెందిన గురువు రంజు ప్రవీణ వద్ద శిక్షణ తీసుకుం టుంది హితక, రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో మంది కళాకారులూ ప్రదర్శించిన కూచిపూడి నృత్య ప్రదర్శనలు అభిమానులను ఎంతగానో అలరించాలి. చిన్నతనం నుంచి నృత్యకలపై ఆసక్తి కలపరుస్తూ ఉన్న చిన్నారులను అభినందిస్తూ ప్రముఖ నాట్య గురువుని వల్లభనేని చే తుల మీదుగా మెమొంటోలు, ప్రశంస పత్రం అందుకుంది చిన్నారి హితిక.

## మజీద్ పూర్లో మహిళ గురుకుల డిగ్రీ కళాశాల విద్యార్థుల ఎన్ఎస్ఎస్ శిబిరంలో చెత్త నిర్మూళన




**శామీర్ పేట్ (జనంసాక్షి):** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. కె. అనిత ఆధ్వర్యంలో మజీద్‌పూర్ గ్రామంలో జరుగుతున్న ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ఐదవ రోజు కార్యక్రమాలు ఉత్సాహంగా నిర్వహించారు. సోమవారం రోజు వాలంటీర్లు గ్రామంలో ప్లాస్టిక్ సేకరణ కార్యక్రమం చేపట్టి, ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే పర్యావరణ సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు.అదేవిధంగా వాలంటీర్లు ఇంటింటికి తిరిగి పల్స్ పోలియో గుర్తులు వేసి, చిన్నారులు తప్పకుండా పోలియో చుక్కలు తాగేలా తల్లి దండ్రులను ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. కె. అనిత,పీడీ డా. హైమావతి , ఎన్ఎస్ఎస్ సభ్యురాలు జి. ధనవేణి,విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి

### ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

తాండూరు అక్టోబర్ 13(జనంసాక్షి): రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూ డాలని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ని నాయకులతో కలిసి ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి నియోజకవర్గ పరిధిలో గల పలు సమస్యలను చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు ఇబ్బందులు రాకుండా సకాలంలో వడ్ల, పత్తి కొనుగోలు కేంద్రలు ఏర్పాటు చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి లబ్ధిదారులకు ఇబ్బంది లేకుండా ఇసుక పర్మిషన్లు ఇవ్వాలని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళారు.అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం పూర్తయ్యే విధంగా చూడాలన్నారు. నియోజకవర్గనికి మంజూరైన సబ్ స్టేషన్ల నిర్మాణాలు త్వరగా పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకొవాలని సూచించారు. వీటితో పాటు ముఖ్యమైన పలు సమస్యలను కలెక్టర్ తో ఎమ్మెల్యే చర్చించారు.



# 18న చేపట్టే బందును విజయవంతం చేయండి

### కందుకూర్ రాజ్ కుమార్ ఈడిగ శ్రీనివాస్ గౌడ్



**తాండూరు అక్టోబర్ 13(జనంసాక్షి):** బీసీ 42శాతం రిజర్వేషన్లు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీవో నెంబర్ 9ను హైకోర్టు స్టే విధించడం జరిగింది .దీనికి నిరసిస్తూ ఈ నెల 18వ బీసీ జేఏసీ తరఫున రాష్ట్ర బంద్ కు పిలుపునిచ్చారు. దీనిని విజయవంతం చేయడంలో భాగంగా ఈనెల 15వ తారీకు తాండూరు లోని వినాయక కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ లో ఉదయం 10 గంటలకు బిసి జేఏసీ నాయకులు కందుకూరి రాజ్ కుమార్ , ఈడిగ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో అఖిలపక్ష పార్టీలు బీసీ సంఘాలు కుల సంఘాలు , బీసీ మేధావుల , ఎస్సీ ఎస్టీ బీసీ సంఘాల సన్నాక సమావేశం ఏర్పాటు చేయ డం జరిగింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వం కుల గణన చేసి 50 శాతం సీలింగ్ ఎత్తివేస్తూ చట్టం చేసి గవర్నర్ దగ్గరికి పంపి 30 రోజులు గడుస్తున్న ఆమోదం తెలపలేదు .దీనిలో భాగంగానే జీవో నంబర్ నైన్ తీసుకొచ్చి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వడం జరిగింది. దీనిని సవాలు చేస్తూ రెడ్డి జాగృతి అధ్యక్షుడు మాధవరెడ్డి కోర్టుకు వెళ్లడంతో స్టే విధించడం జరిగింది. కావున రానున్న రోజుల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఏ విధంగా సాధించుకోవాలో చర్చించుకోవడా నికి భవిష్యత్తు కార్య చరణ ప్రకటించడానికి ఈ అఖిలపక్ష సన్నాక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది .కాబట్టి అఖిలపక్ష పార్టీల నాయకులు , బిసి నాయకులు బీసీ కుల సంఘాల నాయకులు ఎస్సీ ఎస్టీ బీసీ సంఘాల నాయ కులు బీసీ మేధావులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



## శ్రీనివాస్ నగర్ కాలనీ అధ్యక్షులుగా వివిఎస్ఎన్ సత్యనారాయణ (నాగు) ఎన్నిక

**కాప్రా, అక్టోబర్ 13 (జనంసాక్షి) :** ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికలలో కాలనీ అధ్యక్షులుగా వివిఎస్ఎన్ సత్యనారాయణ (నాగు) తన సమీప ప్రత్యర్థిపై 69 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. అదేవిధంగా ఉపాధ్యక్షులుగా శ్రీనివాస్ రెడ్డి (49) ఓట్లు, సిహెచ్. రాజిరెడ్డి (24) జి. రమేష్ (56) ఓట్ల మెజారిటీతో తమ సమీప ప్రత్యర్థులపై విజయం సాధించారు. ప్రధాన కార్యదర్శిగా జి. సద్గుణ చారి (50) ఓట్లు, సంయుక్త కార్యదర్శిగా కె. చంద్ర రెడ్డి (70), ఎం. శశిధర్ రావు (47), బి నరసింహారెడ్డి 63 ఓట్ల మెజారిటీతో తమ సమీప ప్రత్యర్థులపై విజయం సాధించారు. కోశాధికారిగా సిహెచ్. కృష్ణారెడ్డి 64 ఓట్ల మెజారిటీతో తన సమీప ప్రత్యర్థి పై విజయం సాధించారు. ఆదివారం రాత్రి ఎన్నికల ఫలితాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. నూతనంగా



ఎన్నికైన కాలనీ అసోసియేషన్ నాయకులను అభినందించారు. రాజకీయాల కతీతంగా కాలనీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. కాలనీ అభివృద్ధికి పూర్తిగా సహకరిస్తారని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కాలనీ అధ్యక్షుడు నాగు మాట్లాడుతూ కాలనీ సంక్షేమానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. తనను రెండుసార్లు ప్రధాన కార్యదర్శిగా, ప్రస్తుతం అధ్యక్షులుగా గెలిపించిన కాలనీ ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## జర్నలిస్టుల చొరవతో 24 గంటల్లోనే కుటుంబీకుల వద్దకు చేరుకున్న మానసిక వికలాంగుడు


**ఇబ్రహీంపట్నం, అక్టోబర్13(జనంసాక్షి):** జర్నలిస్టుల చొరవతో 24 గంటలలో మానసిక వికలాంగుడు పూసల నరేందర్ కుటుంబానికి చేరుకున్నడు. రంగారెడ్డి జిల్లా మంచాల మండలం విలేకరులు హనుమంతు సుదర్శన్, మ్యాడం గోవర్ధన్ ల చొరవతో పూసల నరేందర్ కి విముక్తి కలిగింది. సంవత్సర కాలం నుండి మతిస్థిమితం కోల్పోయి ఆశ్రమంలో ఉంటున్న వ్యక్తిని పోలీసుల ఆధ్వర్యంలో మానవ సేవ ఆశ్రమం వారు కుటుంబ సభ్యులకు అప్పజెప్పారు. జగిత్యాల జిల్లా జగ్గసాగర్ నుండి పని కోసం వచ్చిన పూసల నరేందర్ రోడ్డు ప్రమాదంలో కాలు విరిగి మతిస్థిమితం కోల్పోయి మంచాల మండలం ఆగపల్లి గ్రామంలోని ఒక అనాధాశ్రమంలో ఉంటున్నాడు. ఈ విషయంపై కుటుంబ సభ్యులు బోడుప్పల్ పోలీస్ స్టేషన్ లో 24 జనవరి 2025న ఫిర్యాదు కూడా చేశారు. ఆదివారం రోజు ఆశ్రమాన్ని సందర్శించడానికి వచ్చిన విలేకరులు ఆశ్రమంలో ఉన్న నరేందర్ ను ఎక్కడి నుంచి వచ్చావని ప్రశ్నించగా అతడు చెప్పిన వివరాల ప్రకారం జగిత్యాల జిల్లాలోని జగ్గసాగర్ ప్రాంతవారికి, గ్రామ పెద్దలకు చరవాణి ద్వారా సమాచారం అందించడంతో సోమవారం ఉదయం నరేందర్ భార్య




శ్రీలత, బావమరిది అనిల్ కుమార్ లు వచ్చి నరేందర్ ను స్వగ్రామానికి తీసుకెళ్లడం జరిగింది. దీంతో కుటుంబ సభ్యుల సంతోషానికి అవధులు లేవని ఆనందభాష్పాలతో తెలిపారు.



**కాప్రా (జనంసాక్షి):** తెలంగాణ ఉద్యమ మాజీ జేఏసీ కన్వీనర్, తెలంగాణ ఉద్య మకారుల ఫోరం మీడియా కో -ఆర్డినేటర్ దొమ్మాటి కిరణ్ కుమార్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎం. కోదండరాం కిరణ్ కుమార్ రావును శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



**బొంరాస్ పేట, అక్టోబర్ 13 (జనంసాక్షి):** బొంరాస్ పేట మండలం ఎన్నేపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం చేయడానికి ఏజెన్సీ మహిళ నిరాకరించింది.విషయం తెలుసుకున్న డీఈఓ రేణుక దేవి స్థానిక ఎంఈఓ హరిలాల్ ను ఆదేశించడంతో సోమవారం పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజన ఏజెన్సీ మహిళతో మాట్లాడారు.అనంతరం హెల్పర్ సహాయంతో మధ్యాహ్న భోజనము వడ్డించారు.ఆయన వెంట జిహెచ్ఎం రవీందర్ గౌడ్ ఉన్నారు.



**బొంరాస్ పేట,అక్టోబర్ 13 (జనంసాక్షి):** బొంరాస్ పేట మండలం మదనపల్లి గ్రామ పంచాయతీకి సంబంధించి సింగిల్ ఫేస్ మోటర్ ను గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించారని సోమవారం పంచాయతీ కార్యదర్శి అండాలు అన్నారు .మోటారు దొంగిలించడంతో నర్సరీలో నీరు పట్టేందుకు ఇబ్బందికరంగా మారిందని,అపహరణపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

## వర్షాలతో దెబ్బతిన్న రోడ్లు, డ్రైనేజీ సరిచేయాలి

### అల్వాల్ ప్రజావాణిలో కిషన్ ప్రసాద్ కాలనీ వాసుల వినతి



**అల్వాల్, అక్టోబర్ 13(జనంసాక్షి):** భారీ వర్షాలతో కిషన్ ప్రసాద్ కాలనీలో రో డ్లు పాడైపోయి, డ్రైనేజీ వ్యవస్థ దెబ్బతిన్నదని కాలనీ వాసులు ప్రజావాణిలో డీసీ శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. వెంటనే ప్యాచ్‌వర్క్ చేయించి, వీధి దీపాలు సరిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అశోక్‌కుమార్, శివకు మార్, రాజకుమార్, సునీల్, కుమార్, బాలరాజ్, రామ్‌చందర్ పాల్గొన్నారు.

# నిరుపేదల పెన్నిధి కల్యాణ లక్ష్మి ... షాదిముబారక్ పథకం

### పిఏసి చైర్మన్ అరికెపూడి

**శేరిలింగంపల్లి, అక్టోబర్ 13 (జనంసాక్షి) :** రాష్ట్రంలోని నిజమైన నిరుపేద వర్గాల పెన్నిధిగా కల్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ పథకం చరిత్రలో నిలిచిపోతుందని రాష్ట్ర ప్రజాపద్దుల కమిటీ చైర్మన్ అరికెపూడి గాంధీ పేర్కొన్నారు. ఈ మేరకు శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధి వివిధ డివిజన్లకు సంబంధించి మంజూరైన 186 మంది లబ్ధిదారులకు ఒక కోటి 86 లక్షల 21 వేల ఐదు వందల డెబ్భై ఆరు రూపాయల ఆర్థిక సహకారాన్ని చెక్కుల రూపేణా లబ్ధిదారులకు అరికపూడి అందజేశారు. శేరిలింగంపల్లి మండలం పరిధి కొండాపూర్, గచ్చిబౌలి, శేరిలింగంపల్లి, మాదాపూర్, మియాపూర్, హాఫీజ్పేట్, చందానగర్, భారతి నగర్(పార్ట్) డివిజన్ల పరిధిలో మొత్తం 186 మందికి ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందని అరికపూడి వివరించారు. మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డితో కలిసి చెక్కుల రూపేణా అధికారులకు ఆర్థిక సహకారాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ ఈ రోజు ఆయా లబ్దిదారులకు కల్యాణ లక్ష్మీ/షాది ముబారక్ చెక్కులు అందచేయడం చాలా సంతోషకరమైన విషయంగా ఆయన అభివర్ణించారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని, పేదింటి ఆడ బిడ్డకు పెద్దన్నలాగా నిలబడి వివాహ సమయంలో ప్రభుత్వం నుండి అందజేస్తున్న సహాయాన్ని చెక్కుల రూపంలో అందించి తన బాధ్యతను నిర్వర్తిస్తున్నారని అరికపూడి కొనియాడారు. నిరుపేద ఆడపడుచుల పెళ్లికి దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రప్రభుత్వం మానవతా దృక్పథంతో కల్యాణలక్ష్మీ, షాది ముబారక్ పథకం ప్రవేశపెట్టడం జరిగిందని, అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పిఏసి చైర్మన్ సూచించారు. పేదింటి ఇండ్లలో సంతోషంతో ఆడ పిల్లల పెండ్లి జరగాలన్న గొప్ప సంకల్పంతో కల్యాణ లక్ష్మీ/షాది ముబారక్ పథకాన్ని ఎంత కష్టమైనా సరే ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యతతో అమలు పరుస్తున్న విషయాన్ని ఆయన ఎత్తిచూపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, నాయకులు , కార్యకర్తలు, మరియు లబ్ధిదారులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# హెల్మెట్, లైసెన్స్ లేకుండా వాహనాలను నడిపితే కఠిన చర్యలు

### చేవెళ్ల ఎస్ఐ శిరీష

**చేవెళ్ల, అక్టోబర్ 13 (జనంసాక్షి) :** ఎవరైనా హెల్మెట్ లేకుండా లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. చేవెళ్ళ మున్సిపల్ కేంద్రంలోని షాబాద్ చౌరస్తాలో ఎస్సై శిరీష ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీ లు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ శిరీష మాట్లాడుతూ...మోటర్ సైకిల్ నడుపుతున్న వారికి అలాగే వెనకాల కూర్చున్న వారికి ఇద్దరికీ తప్పనిసరిగా హెల్మెంట్ ఉండాలని వాహనదారులకు సూచించారు. వాహనదారులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. కారు నడుపుతున్న వారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ పెట్టుకుని వాహనం నడపాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత వాహనదారులది ప్రతి ఒక్కరిదీ అని స్పష్టం చేశారు. వాహనదారులు ముఖ్యంగా ఇన్సూరెన్స్ చేయించుకోవాలి అని సూచించారు. రోడ్డు మీద వాహనం నడుపుతున్నప్పుడు అన్ని జాగ్రత్తలు పాటించి సురక్షితంగా ఇంటికి చేరుకోవాలని వాహనదారులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. నిబంధనలు ఉల్లంఘించకుండా ప్రయాణం చేయాలని కోరారు. అలాగే చేవెళ్ల బస్టాండు నుండి షాద్ నగర్ వైపు వెళుతున్న ఆర్టీసీ బస్సు లో ఫుట్ బోర్డు మీద ప్రయాణం చేస్తున్న విద్యార్థులను గమనించి బస్సు ఆపి వారికి కౌన్సిలింగ్ ఇచ్చి ఫుట్ బోర్డు మీద ప్రయాణం ప్రమాదకరమని తెలియజేసి ఫుట్ బోర్డు మీద ప్రయాణం చేస్తున్న వారిని లోపలికి పంపించారు. ఈ తనిఖీలో భాగంగా పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.



## పోలియో చుక్కలు చిన్నపిల్లల ఆరోగ్యవంతమైన చుక్కలు

### మండల వైద్యాధికారి అన్నపూర్ణ

**మొయినాబాద్ అక్టోబర్ 13 (జనంసాక్షి) :** ప్రభుత్వం ద్వారా ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని పిల్లల తల్లిదండ్రులు పిల్లలకు సద్వినియోగం చేసుకునేలా చూడాలని మండల వైద్యాధికారి అన్నపూర్ణ, సిహెచ్వి వెంకట్రెడ్డిలు పేర్కొన్నారు. వల్స్ పోలియో చుక్కలు రెండవ రోజు ఇంటింటి కార్యక్రమంలో భాగంగా కనకమామిడిలో చిన్న పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొయినాబాద్ మండలంలో ఇప్పటి వరకు వల్స్ పోలియో చుక్కల వంపిణి కార్యక్రమం 99 శాతానికి చేరిందని తెలిపారు. అక్కడక్కడ మిగిలి ఉన్న బంధువుల ఇంటికి ఇతర ప్రాంతాలకు వెళ్లిన పిల్లలు ఉంటే నేడు మంగళవారం వల్స్ పోలియో చుక్కలు గ్రామాలలో ఇంటింటికి తిరిగి వేయడం జరుగుతుందని మండల కేంద్రంలోని వైద్య ఆరోగ్య కేంద్రంలో వల్స్ పోలియో చుక్కల కేంద్రం ఉంటుందని తెలిపారు. దీనిని చిన్నపిల్లల తల్లిదండ్రులు పిల్లలకు వల్స్ పోలియో చుక్కలు వేసి వారి ఆరోగ్యానికి మేలు చేయాలని పేర్కొన్నారు.



## మదినగూడ సర్వీస్ రోడ్‌లో ఆక్రమణలను తొలగించాలి

### సైబరాబాద్ జాయింట్ సిపి

**శేరిలింగంపల్లి, అక్టోబర్ 13 (జనంసాక్షి) :** సైబరాబాద్ కమిషనరేట్ పరిధి మదీనాగూడ సర్వీస్ రోడ్డు పరిధిలోని ఆక్రమణలను తొలగించి ట్రాఫిక్ రద్దీని నియంత్రించాల్సిన అవసరం ఉందని సైబరాబాద్ జాయింట్ సిపి గజరావు భూపాల్ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశంలో జాయింట్ సిపి మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న బృహత్ కార్యక్రమాలలో భాగంగా సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ నియంత్రణకు అనేక విప్లవాత్మక మార్పులను చేపట్టడం జరుగుతుందని ఇందులో భాగంగా ఆయా ప్రధాన రోడ్లు, కూడళ్లలోని ఫుట్ పాత్ ఆక్రమణదా రులను అక్కడినుండి తొలగించడం ద్వారా రోడ్ల విస్తరణను పెంచి వాహనాల రాకపోకలు సాఫీగా జరిగేలా తగిన చర్యలు తీసుకునే క్రమంలో మదినగూడ సర్వీస్ రోడ్డులోని ఆక్రమణలను తొలగిం చడం జరుగుతుందన్నారు. జిహెచ్ఎంసి అధికారుల సహకారంతో ఫుట్ పాత్ ఆక్రమణలను తొలగిస్తే రోడ్డు మరింత విశాలంగా వాహనాల రాకపోకలు, పాదాచారుల ప్రయాణం సాఫీగా సాగి ట్రాఫిక్ అడ్డంకులు తొలిగే అవకాశం ఉందన్నారు. ఇందులో భాగంగా ఈ మార్గం గుండా జరిగే రాకపోకలను మళ్లించి సాఫీగా కొనసా గించ డానికి ఆల్విన్ చౌరస్తా మీదుగా లింగంపల్లి వైపుకు కొనసాగించాల ని జాయింట్ సిపి గజరావు అధికారులకు ఆదేశాలను జారీ చేశారు.



## కొడంగల్ మండలంలో గురుకులాల నిర్మాణానికి ప్రజాభిప్రాయ సేకరణ



**కొడంగల్, అక్టోబర్ 13 (జనంసాక్షి):** మెడికల్, వెటర్నరీ, సమ్మిళిత గురుకులాలను కొడంగల్ మండల పరిధిలోనే నిర్మించాలన్న డిమాండ్‌కు మద్దతుగా కొడంగల్ అభివృద్ధి పరిరక్షణ ఐక్య కార్యాచరణ కమిటీ (కెడిపిజేఏసీ) ఆధ్వర్య ంలో ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.కొడంగల్ మండల కేంద్రంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి సంతకాలు సేకరించడం, వారి అభిప్రాయాలను స్వీకరించడం జరిగింది. ఇందులో భాగంగా కుల, మత, వర్గ బేధం లేకుండా ప్రతి ఒక్కరు ఈ డిమాండ్‌కు సంపూర్ణ మద్దతు తెలిపారు.ప్రతి వ్యాపారి, సామాజిక కార్యకర్త కూడా కొడంగల్ కు వచ్చిన అభివృద్ధి అవకాశాలను స్థానికంగానే అమలు చేయాలని, విభజించకుండా సమగ్రంగా కొడంగల్ మండలంలోనే ఈ సంస్థలు ఏర్పడాలని ముక్తకంఠంతో కోరారు.ఈ కార్యక్రమంలో కెడిపిజేఏసీ కన్వీనర్ కోట్రిక లక్ష్మీనారాయణ గుప్తా, కో కన్వీనర్లు గంటి సురేష్, ఎరన్‌పల్లి శ్రీనివాస్, రమేష్ బాబు, వెంకట్రాం రెడ్డి, పవన్ కుమార్, లహోటి, ఫిరోజ్ ఖాన్, మాఫీ వెంకటయ్య, ప్రవీణ్, రఫిక్ తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తల అభీష్టం మేరకే జిల్లా అధ్యక్షుడి ఎంపిక

### ఏఐసిసి పరిశీకురాలు డాక్టర్ అంజలి నింబల్కర్



**శామీర్ పేట్ (జనంసాక్షి):** తుంకుంట మున్సిపాలిటీ పరిధిలో ఎస్ఎన్ఆర్ ఫంక్షన్ హాల్ లో సృజన అభియాన్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ ముఖాముఖి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐసిసి పరిశీకు రాలు డాక్టర్ అంజలి నింబల్కరార్ హాజరయ్యారు. మేడ్చల్ నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ అధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐసీసీ సభ్యులు డాక్టర్ అంజలి నింబాల్కర్కర్ హాజరయ్యారు. నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను నుండి అభిప్రాయ సేకరణలో అధ్యక్ష పదవి కోసం 7 గురు పోటీలో ఉన్నారు.వారిలో వేణుగోపాల్ రెడ్డి,సింగి రెడ్డి హరివర్ధన్ రెడ్డి, వజ్రేశ్ యాదవ్, రాపోలు రాములు,గోనే మహేందర్ రెడ్డి,నక్క ప్రభాకర్ గౌడ్, వేణు గోపాల్ రెడ్డిలు పోటీలో ఉన్నారన్నారు. ఈ నెల 18 వరకు ఇంకా ఎవరైనా అధ్యక్షులుగా ఉండా లంటే పేరు ఇవ్వొచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుధీర్ రెడ్డి, హరివర్ధన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింలు యాదవ్,జైపాల్ రెడ్డి, తుంకి రమేష్, వెంకటేష్, వై ఎస్ గౌడ్, పాల్గొన్నారు.

## ప్రతి రైతు తప్పనిసరిగా పంటల వివరాలు నమోదు చేసుకోవాలి

### తుంకిమేట్ల క్లస్టర్ ఏఈవో శైలజ

**బొంరాస్ పేట, అక్టోబర్ 13(జనంసాక్షి):** రైతులు వానాకాలంలో సాగుచేసిన పంటల వివరాలను నమోదు చేసుకోవాలని బొంరాస్ పేట మండలం తుంకిమేట్ల క్లస్టర్ ఏఈవో శైలజ అన్నారు.సోమవారం మండల పరిధిలోని ఏర్పుమళ్ళ గ్రామంలో రైతులు సాగు చేసిన పంటల వివరాలను నమోదు చేశారు.పంటల వివరాలు నమోదు చేసుకోవడం ద్వారా ప్రభుత్వమే ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం అమ్ముకునేందుకు వీలుంటుంద న్నారు.రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

